తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
1 నవంబర్ 2025



# పట్టు పరిశ్రమను పరిశీలించిన సైన్స్ విద్యార్థులు

### క్షేత్ర పర్యటన విద్యార్థి అభ్యాసనానికి బలమైన పునాది

**తలకొండపల్లి అక్టోబర్ 31(జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి డిగ్రీ కళాశాల సైన్స్ విద్యార్థులు జంతుశాస్త్రం అధ్యాపకులు బుద్ధుల రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ పరిసర ప్రాంతాలలో పలు క్షేత్రాలను సందర్శించారు.శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని కొరింతకుంట తండా లోని పట్టు పరిశ్రమ క్షేత్రాలలో పట్టు పురుగు జీవితానికి సంబంధించి,పట్టు సాగు వలన యువతకు ఎలాంటి స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చు అనే విషయాలను స్వయంగా పరిశీలించి,జాతీయస్థాయిలో ఉత్తమ రైతు అవార్డును పొందిన శక్రు నాయక్,ను అడిగి తెలుసుకున్నారు.అలాగే సేంద్రియ వ్యవసాయ పద్ధతులను గురించి తెలుసుకున్నారు.ఉత్తమ రైతు అవార్డు పొందిన శక్రు నాయక్,ఎందరో యువ రైతులకు ఆదర్శప్రాయుడని అధ్యాపకులు బుద్ధుల రామకృష్ణ కొనియాడారు.ఈ సందర్భంగా శక్రు నాయక్ మాట్లాడుతూ..విద్యార్థులు పాఠ్యపుస్తకాలలో ఉన్న జ్ఞానాన్ని పొందడంతో పాటు క్షేత్ర పర్యటన ద్వారా ప్రత్యక్ష అనుభవంతో ఎక్కువ విజ్ఞానాన్ని పొందుతారని విద్యార్థులకు సూచించారు.అనంతరం శక్రు నాయక్ ను విద్యార్థులు పూలమాల శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రమౌళి,ఆఫ్రీన్,రైతులు తిరుపతిరెడ్డి, రవీందర్, దస్రు, రవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



### ఏకతాదినోత్సవం సందర్భంగా దమ్మాయిగూడాలో

# 2కే మారథాన్ ఉత్సాహం

**జవహర్ నగర్, దమ్మాయిగూడ, అక్టోబర్ 31 (జనంసాక్షి):**




పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రాష్ట్రీయ ఏకతాదినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 2కే మారథాన్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ మారథాన్‌ను జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య ఆధ్వర్యంలో దమ్మాయిగూడ నుండి సాకేత్ టవర్ వరకు నిర్వహించారు. విద్యార్థులు, యువతలో శారీరక ఆరోగ్యం, ఫిట్నెస్ పట్ల అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఇన్స్పెక్టర్ సైదయ్య తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన యువత, విద్యార్థులు, ఫిట్నెస్ ట్రైనర్లు, మీడియా ప్రతినిధులు, స్థానిక ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డిఐ శ్రీనివాస్, ఎస్ఐలు ఇద్రిస్ అలీ, లక్ష్మణ్, రాము నాయక్, వేణు మాధవ్, పోలీసు సిబ్బంది, హఠయోగ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శంకరాచారి, యోగా సాధకులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



**బొంరాస్ పేట/దుద్యాల, (జనం సాక్షి):**
దుద్యాల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో శుక్రవారం ట్రైనీ కలెక్టర్లు హర్ష చౌదరి,చంద్ర కిరణ్ పర్యటించారు.గ్రామ శివారులోని సర్వే నంబరు 1లో పెండింగ్ మ్యూటేషన్, మోకా పంచనాములను పరిశీలించారు.భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఎలా పరిష్కరిస్తారో అనే ప్రక్రియను తహసిల్దార్ కిషన్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శివకుమార్,ఆర్ఐ నవీన్ కుమార్,రెవిన్యూ సిబ్బంది పకీరప్ప,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



### అగ్ని ప్రమాదాల నివారణపై

# బస్టాండ్ ఆవరణలో అవగాహన కార్యక్రమం

**కొడంగల్,అక్టోబర్ 31(జనం సాక్షి) :** తరచుగా బస్సుల్లో చోటుచేసుకుంటున్న అగ్ని ప్రమాదాల నేపథ్యంలో తీవ్ర ప్రాణ-ఆస్తి నష్టం జరుగుతున్న విషయం దృష్ట్యా శుక్రవారం కొడంగల్ బస్టాండ్ పరిధిలో అగ్ని ప్రమాదాల నివారణ మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అగ్నిమాపక కేంద్రాధికారి పి. ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్సు డ్రైవర్లు మరియు కండక్టర్లకు కింది సూచనలు ఇవ్వబడ్డాయి.ప్రతి బస్సులో ఫైర్ ఎక్స్టింగ్విషర్ తప్పనిసరిగా అమర్చుకోవాలి. అత్యవసర పరిస్థితులలో ఉపయోగపడే విధంగా గ్లాస్ బీటింగ్ హ్యామర్లు ఏర్పాటు చేయాలి.అగ్ని ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే తడబడకుండా, ఓర్పుతో మరియు చాకచక్యంగా ప్రయాణికులను కాపాడే విధానంపై మార్గనిర్దేశం చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో కొడంగల్ అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్కతల నుండి వట్టిమీనేపల్లి వరకు రన్ ఫర్

### యూనిట్ ప్రారంభించిన నవాబుపేట్ ఎస్సై పుండ్లిక్

**నవాబుపేట్ అక్టోబర్ 31(జనం సాక్షి) :**
నవాబు పెట్ మండల కేంద్రంలోని అర్కతల ఎక్స్ రోడ్ నుండి వట్టిమినేనిపల్లి వరకు రన్ ఫర్ యూనిటీ వంటి వంటి కార్యక్రమాల ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నవాబ్ పేట్ పోలీస్ శాఖ ఆద్వర్యంలో శుక్రవారం నవాబ్ పేట్ మండలం కేంద్రంలోని ఆర్కతల ఎక్స్ రోడ్డు వట్టిమీనేపల్లి వరకు “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై జీ. పుండ్లిక్ జండా ఊపి 2కె రన్ ను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా శుక్రవారంనవాబుపేట్ ఎస్సై జీ. పుండ్లిక్ మాట్లాడుతూ దేశ ఐక్యత,సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని,ఆయన ఆలోచనలు,స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.“రన్ ఫర్ యూనిటీ” వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు.యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధు లకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు.యువతరం ఆయన ఆశయాలను, దేశ సమగ్రత కోసం ఆయన పడిన తపనను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపినారు.

ఇట్టి కార్యక్రమంలో సిబ్బంది,మండల నాయకులు,మండల యువతి యువకులు,విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నవాబ్ పేట్ పోలీస్




శాఖ ఆద్వర్యంలో శుక్రవారం నవాబ్ పేట్ మండలం కేంద్రంలోని ఆర్కతల ఎక్స్ రోడ్డు వట్టిమీనేపల్లి వరకు “రన్ ఫర్ యూనిటీ” కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్సై జీ. పుండ్లిక్ జండా ఊపి 2కె రన్ ను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై జీ. పుండ్లిక్ మాట్లాడుతూ దేశ ఐక్యత,సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలోచిరస్మరణీయమని,ఆయన ఆలోచనలు,స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.“రన్ ఫర్ యూనిటీ” వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు.యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్ట వుతుందని అన్నారు.యువతరం ఆయన ఆశయాలను, దేశ సమగ్రత కోసం ఆయన పడిన తపనను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపినారు.
ఇట్టి కార్యక్రమంలో సిబ్బంది,మండల నాయకులు, మండల యువతి యువకులు,విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి
- **20,35,625 ఉచిత చేప పిల్లలు పంపిణీ**



**బొంరాస్ పేట,అక్టోబర్ 31 (జనంసాక్షి):** రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం కృషి చేస్తుందని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం బొంరాస్ పేట పెద్ద చెరువులో 1,04,000 ఉచిత చేప పిల్లలను కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్,కాడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్యతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గానికి 20,35,625 లక్షల ఉచిత చేప పిల్లలు రావడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్య,కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబ య్య గౌడ్,పిఎసీఎస్ చైర్మన్ జయకృష్ణ,కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్, నాయకులు రాంరెడ్డి, వెంకట్ రాములు గౌడ్,అంజిల్ రెడ్డి,మల్లేష్,మల్లికార్జున్,నరసింహ నాయుడు,దేశ్య నాయక్, వీరేశం,ఆయా గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

- **ఉప్పల్ దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి**



**ఉప్పల్ 31 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను నిర్వహిం చారు. ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా సమీపంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి ఈ సందర్భగా పార్టీ నేతలు నివాళులు అర్పించారు.ఈ కార్యక్ర మంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,డివి జన్ అధ్యక్షులు ,మహిళా కాంగ్రెస్,ఎస్ సిసెల్,బిసి సెల్, యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శామీర్ పేట్‌లో సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి వేడుకలు

**శామీర్ పేట్ (జనంసాక్షి):** సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అప్జల్ ఖాన్ శుక్రవారం శామీర్ పేట్ లో ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అప్జల్ ఖాన్ విద్యార్థులకు పండ్లు, చాక్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. దేశ స్వాతంత్ర్యం లో కీలక భూమిక పోషించి న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు మనిషి గా ప్రసిద్ధి పొందారని అన్నారు. విద్యార్థులు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి దేశ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేయ్యాలని పిలుపు నిచ్చారు. భారత దేశ మోదటి ఉప ప్రధాని గా ప్రజలకు ఆయన చేసిన సేవలను అప్జల్ ఖాన్ ఈ సందర్భంగా ఉటంకించారు. ఈ కార్యక్రమంలో అప్జల్ ఖాన్ తో పాటు నాయకులు పి నర్సింహా రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి శంకర్ నాయక్, ఉపాధ్యాయులు డి మహేష్, హరి శంకర్ విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా ఏఐటియుసి 106వ ఆవిరి బావ దినోత్సవ వేడుకలు

**బోడుప్పల్ అక్టోబర్ 31 (జనంసాక్షి):** మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ చౌరస్తాలో ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్స్ రాష్ట్ర నాయకురాలు పారిజాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ హాజరైనారు. ఏఐటియుసి మండల కార్యదర్శి దండు రమేష్ ఏఐటియుసి జండాను ఎగరవేసినారు ఈ కార్యక్రమమును ఉద్దేశించి రచ్చ కిషన్, తండు రమేష్ మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి చేసిందని అన్నారు.1920 వ సంవత్సరంలో ఆవిర్భవించిన తర్వాత అనేక కార్మిక చట్టాలు వచ్చాయని 1921లో ప్రాక్టీస్ యాక్టుకు సవరణ చేయించుకున్నాము. అలాగే 1923 కార్మిక నష్టపరిహార చట్టం, 1926లో ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ యాక్ట్ సవరణ చేయించుకున్నామని తెలియజేశారు. కార్మిక వర్గ హక్కుల కోసమే గాక దేశ స్వాతంత్రంలో కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషిచేసి అసాధారణ త్యాగాలు బలిదానాలు, పోలీస్ దాష్టికాలు, పెట్టుబడిదారుల గుండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్ ఎరుపెక్కిం దన్నారు. కోట్లాది




మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని తెలియజేశారు. మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు జి నాగరాజు, ఎండి అన్వర్, బి ఐలయ్య, కే ప్రమీల, ఆండా లు, ఇస్తారి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు ఎన్ ధనలక్ష్మి, జే మనోహర, డి కృష్ణకుమారి, కే కుమారి, పి సుశీల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మణికొండలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు మాజీ వైస్ చైర్మన్ కె నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉక్కుమనిషి సర్దార్ పటేల్ దేశ సమైక్యతకు చేసిన సేవలను గుర్తు చేశారు.అనంతరం నేతలతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు బి. రవికాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, వందన నాగేష్, జొన్నాడ లక్ష్మి, చి. ఇందిరా, చిలుకూరి బీరప్ప, శివరాం రెడ్డి, వినోద్, యాదయ్య, ఆనందరావు, రాజేష్, మధు, శంకర్, బి. శివకుమార్, మురళి, భీమ్ రెడ్డి, మోహన్ రెడ్డి, గణేష్, రాము, తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం



**మల్కాజిగిరి, అక్టోబర్31 (జనంసాక్షి):** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నేరేడ్ మెట్ చౌరస్తా లోని ఇందిరాగాంధీ విగ్రహానికి మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనం తరం ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎస్సార్ ప్రసాద్, ఇందిర చంద్రశేఖర్, చంద్రశేఖర్, చిర్రా రాజలింగం, యాది, ప్రవీణ్, జాన్సన్, రాఘవన్, ప్రభ, చెన్నారెడ్డి, మోహన్, నర్సింగ్ రావు, చార్లీ, యాప్రాల్ మహేష్, కృష్ణ, రాజేష్, సప్తగిరి కాలనీ కృష్ణ, అజయ్, పాస్టర్ రాజు, మనోజ్, నాయుడు, మల్లిక, కవిత, విజయలక్ష్మి, కోటేశ్వరి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## వనభోజనాలకు ఆహ్వానం

**ఉప్పల్ అక్టోబర్ 31 (జనంసాక్షి):** బ్రాహ్మణ సేవా సమాఖ్య-తార్నాక డివిజన్ ఆధ్వర్యంలో నవంబరు 9న కార్తిక వనభోజనాలు నిర్వహించనున్నారు. మల్లాపూర్ లోని వీఎన్ఆర్ గార్డెన్లో జరిగే వనభోజనాలకు మాజీ ఎంపీ వేణుగోపాల చారిని సమాఖ్య ప్రతినిధులు ఆహ్వానించారు. సమాఖ్య మహిళా అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్, సుజాతమ్మ, కార్యదర్శి బి. సవిత, కార్యదర్శి రవీంద్రనాథ్, ప్రతినిధులు కృష్ణమోహన్, శాంత, నారపరాజు, భావన పాల్గొన్నారు.

## ఐక్యతను చాటెందుకే రన్ ఫర్ యూనిటీ

### ఎస్సైలు బాల వెంకటరమణ,యాదగిరి



**బొంరాస్ పేట/ దుద్యాల,అక్టోబర్ 31 (జనంసాక్షి):** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమము ఐక్యతను చాటేందుకే అని ఎస్సైలు బాల వెంకటరమణ,యాదగిరి అన్నారు.బొంరాస్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో తుంకిమెట్ల చౌరస్తా నుండి నాందాపూర్ వరకు 3 కిలోమీటర్లు 2కే రన్నింగ్ నిర్వహించారు.దుద్యాల పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్నింగ్ పోటీలు దుద్యాల మండల కేంద్రం నుండి దుద్యాల గేటు వరకు జరిగాయి. దుద్యాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు యువకులకు ప్రథమ బహుమతిగా రూ.2000,ద్వితీయ బహుమతిగా రూ .1500,తృతీయ బహుమతిగా రూ .1000 జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్ తో కలిసి ఎస్సై యాదగిరి అందజేశారు.ఆయా మండలాల్లో జరిగిన కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్,రాంరెడ్డి,మల్లేష్,నరసింహనాయుడు,దేశ్య నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట, అక్టోబర్ 31 (జనంసాక్షి) :** రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అనారోగ్యం బారినపడి మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని అన్నారు. అర్హులైన పేదలందరూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొత్తం 25 మంది లబ్ధిదారులకు 9 లక్షల 62 వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు త్రిప్పిశెట్టి కరుణాకర్, భాస్కర్ గౌడ్, నాయకులు బీస కరుణాకర్ రెడ్డి,యెన్నం శ్రీధర్ రెడ్డి , లంకాల సురేష్ రెడ్డి , వై. గిరి యాదవ్, రావుల పెంటయ్య, యారం భాస్కర్ రెడ్డి , తుమ్మల గోపాల్, సుందరయ్య, ఎదిరే నాగేశ్వర్ , నీల పాండు, ఎండి అమేర్, దిద్దెల ముత్యాలు,రాజేందర్, పాండు నాయక్ పాల్గొన్నారు.



# పోలీసు ఉద్యోగం సవాళ్లతో కూడుకున్నది

**రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు**



**మల్కాజిగిరి,అక్టోబర్ 31 (జనంసాక్షి):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ పదవీ విరమణ ఐదుగురు సబ్ ఇన్స్పెక్టర్లు మహిపాల్ రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్, రవీంద్ర రెడ్డి, పోలీస్ కంట్రోల్ రూమ్, లాల య్య, పోలీస్ కంట్రోల్ రూమ్, రాజేశ్వర్, హయత్ నగర్ పీఎస్, ఆనంద్ నాయక్, యాదగిరిగుట్ట పీఎస్ లను కమిషనర్ సుధీర్ బాబు రాచకొండ పోలీస్ కార్యాలయంలో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్ధవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ , ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇం దిర, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, సీసీ ఆర్బీ ఏసిపి రమేష్, సీఏఓ అడ్మిన్ పుష్పరాజ్, ఏఏఓ అశోక్ రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రారెడ్డి, కో ఆపరేటివ్ డైరెక్టర్ సువర్ణ పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా ఏఐటీయుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- కార్మికులందరూ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి



**చేవెళ్ల, అక్టోబర్ 31 (జనంసాక్షి):** కార్మికులందరూ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి తెలిపారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చేవెళ్ల పట్టణం కేంద్రం లోని భూపోరాట కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కె రామస్వామి హాజరై ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...1920 అక్టోబర్ 31వ తేదీన భారతదేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని తెలిపారు. భారతదేశంలో ఆ రోజుల్లో కంపెనీలలో 10 గంటల పని గంటల విధానం అమలులో ఉండేది అని బాంబేలో నూలు పరిశ్రమలో వేలాదిమంది కార్మికులు చాలీచాలని జీతాలతో అధిక పనిగంటలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్న తరుణంలో 1917వ సంవత్సరంలో రష్యాలో జరిగిన విప్లవము భారతదేశంలో దాని ప్రభావం పడింది, రష్యా విప్లవ స్ఫూర్తితో భారతదేశంలో కార్మికులు రైతులు కర్షకులు సంఘటితమై ఒక కార్మిక సంఘంగా ఏర్పడాలి అని లాలా లజపతిరాయ్ అధ్యక్షతనలో 1920 అక్టోబర్ 31 వ తేదీన ముంబైలో ఏఐటియుసి కార్మిక సంఘం ఏర్పడిందని, ఒకపక్క స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గం పాలుపంచుకుంటూ కార్మిక హక్కులకు సాధనకై పోరాటం చేస్తూ స్వాతంత్రం రాక పూర్వమే 44 రకాల కార్మిక చట్టాలను సాధించడం జరిగిందని ఎనిమిది గంటల పని విధానము సాధించడం జరిగిందని పేర్కొన్నారు దేశంలో 106 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏదైనా ఉంది అంటే అది ఒక్క ఏఐటియుసి అని కొనియాడారు. దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై దాడి చేయడం మొదలు పెట్టినాడని కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారి శక్తులకు కొమ్ము కాస్తూ 44 రకాల చట్టాలను నాలుగు కోడులుగా చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేశాడని పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను తొలగించి వాటి స్థానంలో 12 గంటల పని దినాలను తీసుకువచ్చాడని అని అన్నారు. భవిష్యత్తులో కార్మిక వర్గం తగిన బుద్ధి మోడీ ప్రభుత్వానికి చెబుతుందని తెలిపారు. కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ బోనస్ గ్రాటివిటీ మొదలగు సౌకర్యాలను యాజమాన్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం అంతా సంఘటితం కావలసిన ఆవశ్యకత ఏర్పడిందని భవిష్యత్తు పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.ప్రభులింగం, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు యండి. మక్బూల్, ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల, బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే.అంజయ్య, మండల పార్టీ కార్యదర్శి మల్గారి సత్తిరెడ్డి, శంకర్పల్లి మండల పార్టీ కార్యదర్శి సుధీర్, ఏఐటీయూసీ నాయకులు శౌరీలు బాబు, పెంటయ్య, సత్తయ్య సుధాకర్ గౌడ్, నరసయ్య, అంజమ్మ, వెంకటమ్మ, హసన్, శ్రీను, షాబాదు నర్సింలు, జయమ్మ, స్వరూప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలి : పవన్ కుమార్

- నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో ఫైనాన్షియల్ లిటరసీ డే కార్యక్రమం:




**కాప్రా అక్టోబర్ 31 (జనంసాక్షి) :** విద్యార్థులకు విద్యతోపాటు ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఎస్‌బీఐ మేనేజర్ పవన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నాగారంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిసి రాములు అధ్యక్షత ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చదువుకునే వయ సులోనే డబ్బులు ఆదా చేస్తే భవిష్యత్తులో ఆర్థిక క్రమశిక్షణతో ఒక లక్ష్యాన్ని చేరుకు నేందుకు అవి ఉపయోగపడతాయి, ఆర్థిక క్రమశిక్షణ జీవితాన్ని నిలబెడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్బిఐ మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్లను చిన్న వయసులోనే ఏర్పాటు చేసుకొని పొదుపు చేసుకోవాలని తెలియజేశారు. సీనియర్ ఉపాధ్యాయులు వనజ మాట్లాడుతూ పొదుపును అలవాటు చేసుకుని కుటుంబసభ్యులకు తెలియజేయాలని సూచించారు. మనం ఆదాయం బట్టి పొదుపు చేయడం, లోన్ తీసుకోవడం గురించి పద్మ టీచర్ వివ రించారు. ఈ కార్యక్రమన్ని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వందన, పద్మ నిర్వహించారు. విలువైన సమయాన్ని కేటాయించి నందుకు బ్యాంకు మేనేజర్ శాలువా తో ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి అరవింద్ కుమార్, రఘు, శ్రీదేవి, సుమతి, మాలోత్ నాయక్ , ఏ సంధ్యా రాణి, బి సంధ్యా రాణి,వరమ్మ, రమా సత్యశ్రీ, కమల, అర్చన, సుప్రజ, గాయత్రీ మరియు వాలంటీర్ స్వప్న, పవిత్ర, పాల్గొన్నారు.

## నేడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

- మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు బండ విష్ణువర్ధన్ రెడ్డి



**మోమిన్ పేట అక్టోబర్ 31 (జనంసాక్షి):** మోమిన్ పేట్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం మధ్యాహ్నం ప్రారంభోత్సవం చేస్తామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు బండ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోమిన్ పెట్ ప్రాథమి కవ్యవ సాయ సహకార సంఘం అధ్యక్షులు బండ విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, మోమిన్పేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారం భోత్సవానికి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకారం అధికారి కే నాగరాజు, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి హాజరవుతారని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారం భోత్సవ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపా ధ్యక్షులు రామచంద్ర రెడ్డి, పాలకవర్గ సభ్యులు హాజరవుతారని అన్నారు.

## పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి వెంకట్



**దోమ అక్టోబర్ 31 (జనంసాక్షి):** శుక్రవారం దోమ మండల విద్యాధికారి వెంకట్ కిష్టాపూర్ కాంప్లెక్స్ లోని ప్రాథమిక పాఠశాల పలుగు తండా, ప్రాథమిక పాఠశాల కుమ్మరి కుంట తండా, ప్రాథమిక పాఠశాల కిష్టాపూర్ పాఠశాలను సందర్శించారు. ఆయా పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను అడిగితెలుసుకోవడం జరిగింది.అలాగే యస్ ఏ 1 ప్రశ్న పత్రాలను చూడటం జరిగింది కిష్టాపూర్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో భాగంగా కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, లాల్య నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంతయ్య ,పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది అదే విదంగా మధ్యాహ్నం 2:00 గంటలకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ (బాయ్స్) పాఠశాలలో యూ డైస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి యూ డైస్ ఫార్మాట్స్ పై పలు అంశాలను ప్రదానోపాధ్యాయులతో చర్చించుకోవడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరూ యూ డైస్ ఫార్మాట్స్ ను రెండు రోజుల్లో పాఠశాల వివరాలు అన్ని ఆన్లైన్ చేసి మనువెల్ రిపోర్ట్ రెండు జతల రిపోర్టును సంబంధిత కాంప్లెక్స్ లో సబ్మిట్ చేయాలన్నారు ఈ శిక్షణ కార్యక్రమంలో, లాల్య నాయక్ , రూప్సింగ్ సార్, ఆర్‌పి వెంకటచారి ,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు,కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు.

## ఏర్రబోడలో ప్రమాదకర స్థితిలో విద్యుత్ స్తంభం



**రాజేంద్రనగర్, అక్టోబర్ 31 (జనంసాక్షి):** ఎర్రబోడ ఏజీ కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో విద్యుత్ స్తంభం తీవ్ర ంగా దెబ్బతిని కూలే ప్రమాదంలో ఉంది. ఈ మార్గం ఏజీ కాలనీకి ప్రధాన రహదారి కావడంతో పాటు, దేవాలయానికి ప్రతిరోజూ భక్తు లు రాకపోకలు సాగించే రద్దీ రహదారి కావడంతో ప్రమాదం అవకా శముంది. ఇటీవల చుట్టుపక్కల పెరిగిన ఏపుగా ఉన్న చెట్లు, వాటి కొమ్మలు విద్యుత్ వైర్లపై పడడంతో ఇప్పటికే కొన్ని వైర్లు తెగిపో యాయి. అదృష్టవశాత్తూ ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికులు వెంటనే ఆ చెట్ల కొమ్మలను తొలగించి, పాత స్తంభం స్థానంలో కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు



కొడంగల్ ,అక్టోబర్ 31 (జనంసాక్షి) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో ఈ రోజు కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ మరియు వ్యాస రచన పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపా ల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారత ప్రభుత్వం 2014వ సంవత్సరం నుండి అక్టోబర్ 31 సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినంగా గుర్తించిందని, స్వాతంత్ర్యం అనంతరం అనేక స్వతంత్ర రాజ్యాలను విలీనం చేసి విశాలమైన స్వతంత్ర భారత దేశాన్ని నిర్మించిన భారత దేశ ఉక్కు మనిషి, సమైక్య భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని తెలిపారు. అయన ఉక్కు సంకల్పం వల్లే నేడు దేశం సమగ్రంగా ఉందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో విద్యార్థులు దేశ సమైక్యతకు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ. క్యూ. ఏ.సి.కో ఆర్డినేటర్ టి. రాంబాబు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి డా.ఇ.సోమ్లా, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు శంకుస్థాపనలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ అక్టోబర్ 31 (జనంసాక్షి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ కె.వి.ఆర్ వ్యాలీలోని రోడ్ నెం.8 లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించా రు .శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పద్మారావు, మనోజ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గురువారెడ్డి, ఏ సురేష్ చంద్ర, జె .ధర్మారావు, హరి వర్ధన్ రావు, శ్రీదేవి, రమాదేవి, జ్యోతి, విజయ్ చంద్ర, సందీ ప్, మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, ఎన్ఎంపీ జనరల్ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లబాయ్ పటేల్ సేవలు అమోఘం

### దోమ ఎస్సై వసంత్ జాదవ్



దోమ అక్టోబర్ 31 (జనంసాక్షి): నిజాంల నుంచి హైదరాబాద్ ను విముక్తి కల్పిం చడం తో పాటు భారత దేశం యూనిట్ గా కలిపేందుకు తీవ్ర కృషి చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్ల బాయ్ పటేల్ సేవలు అమోఘం అని దోమ ఎస్ ఐ సంతోష్ జాదవ్ దోమ మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి అన్నారు. వల్ల బాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా దోమ నుండి తిమ్మాయ్ పల్లి వరకు రన్ ఫర్ యెయిటీ కార్యక్రమం చేయించారు.

# ఘనంగా 150వ జయంతి వేడుకలు

- మహోన్నత వ్యక్తి సర్దార్ పటేల్
- రన్ ఫర్ యూనిటీతో ఐక్యత సందేశం
- ఏసిపి వెంకట్ రెడ్డి



మల్కాజిగిరి,అక్టోబర్ 31(జనంసాక్షి): దేశ ఐక్యతలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఎనలేనిదని కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని 'రాష్ట్రీయ ఏక్తా దివస్' సందర్భంగా కుషాయిగూడ , నేరేడ్‌మెట్ పోలీసులు సంయు క్తంగా "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ఆరున్న ర గంటలకు కుషాయిగూడ ఏసీపీ వెంకట రెడ్డి ఆధ్వర్యంలో రాధిక చౌరస్తా నుండి రాచకొండ కమిషనర్ కార్యాలయం వరకు 2కే రన్‌ను విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంతర్జాతీ య అథ్లెట్ నందిని అగసర, సింగర్ సాహితి పాల్గొని జెండా ఊపి ప్రారం భించారు. నేరేడ్‌మెట్, కుషాయిగూడ పరిధిలోని 300 మంది యువతి యు వకులు విద్యార్థులు, మరియు పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమం లో ఉత్సా హంగా పాల్గొన్నారు. ఏసీపీ వెంకట రెడ్డి మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యానంతరం దేశంలోని 560కి పైగా సంస్థానాల ను స్వతం త్ర భారతదేశంలో విలీనం చేసి, బిస్మార్క్ ఆఫ్ ఇండియా గా పేరు పొందా రని తెలిపారు. 1928లో బార్డోలి సత్యాగ్రహంలో పాల్గొని 'సర్దార్' అనే బిరు దును సంపాదించిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. నేటి యువత ఆయన అందించిన స్ఫూర్తితో, ఐక్యతతో ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారికి పూల కుండీలను అందజేసి శాలువాలతో సత్కరించారు.

# పెద్దేముల్‌లో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



పెద్దేముల్ అక్టోబర్ 31 (జనంసాక్షి): భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి, సందర్భంగా శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో,టి.పి.సి.సి. మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ యం.డి.రియాజ్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా టి.పి.సి.సి. మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ యం.డి.రియాజ్ మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరా గాంధీ గారి సేవలు మరువలేనివి దేశంలో ఉక్కు మనిషిలా దేశం కోసం సేవలు మరువలేని ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డులు భూము లు పంచిన ఘనత ఇందిరా గాంధీదే అని అన్నారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారం లోకి వచ్చిన తర్వాత రైతులకు రెండు లక్షల రైతు ఋణ మాఫీ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ గృహాలకు ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పొదుపు సంగలకు రుణాలకు వడ్డీ మాఫీ. కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన గానత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. అలాగే తాండూర్ నియోజకవర్గానికి, స్థానిక శాసనసభ్యులు బి.మనోహర్ రెడ్డి నియోజకవర్గా నికి అనేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి బాటలో ముందు ఉంచాదని తెలిపారు. అలాగే కోట్ పల్లి ప్రాజెక్టు కాల్వలు మరమ్మతులు కోట్లాది రూపా యలు తీసుకొని వచ్చి వాటి పనులు కొనసాగిస్తున్న ఘనత ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమము లో పాల్గొన్నవారు, కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు డివై నర్సింలు.మండల బీసీ సెల్ కార్యదర్శి వడ్ల ఆనందం.మార్కెట్ కమిటీ సభ్యులు ఎక్బల్ .మాజీ మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ళ గోపాల్ .వార్డ్ సభ్యుడు బ్యాగారి మల్లేశం. యం.డి. నయీం.బ్యాగారి మల్లప్ప. ఇందిరమ్మ కమిటీ సభ్యులు సయ్యద్ షబ్బీర్ .బాయిని అంజి.సవారీ మలప్ప తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ విగ్రహాన్ని తాండూర్‌లో ఏర్పాటు చేయాలి



- ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ సహకరించాలి
- భారతదేశ సమైక్యత ఐక్యత కోసం పటేల్ సేవలు మరువలేనివి
- సర్దార్ పటేల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు

తాండూరు అక్టోబర్ 31(జనంసాక్షి): ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిను పురస్కరించుకుని, తాండూర్ సర్దార్ పటేల్ అసోసియేష న్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.కార్యక్రమంలో సర్దార్ పటేల్ అసోసియేషన్ సభ్యులు, బీసీ నాయకులు, పలువురు రాజకీయ పార్టీ నాయకులు, యువకు లు, మహిళలు పాల్గొని సర్దార్ పటేల్ చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి నివాళులర్పించారు. భారతదేశ సమైక్యత, ఐక్యతకోసం పటేల్ చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సుమారు 20 ఏళ్ల క్రితం మున్సిపల్ కౌన్సిల్‌లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, తాండూర్ మల్లప్ప మడిగా ప్రాంతానికి సర్దార్ పటేల్ చౌక్ గా నామకరణం చేసినట్లు గుర్తు చేశారు.అయితే, ఇప్పటివరకు అక్కడ పటేల్ విగ్రహం ఏర్పాటవడం లేదని విచారం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో సర్దార్ పటేల్ విగ్రహం ప్రతిష్ట కోసం అన్ని పార్టీ నాయకులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ కలిసి తక్షణ చర్యలు తీసుకోవాలని అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రతినిధులు సర్దార్ పటేల్ అసోసియేషన్ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్,కోటం సిద్దలింగం,గడ్డం వెంకటేష్,జోసెఫ్,రాయల్ రాజ్ కుమార్,టైలర్ రమేష్,నాగరం మల్లేశం,కృష్ణ ముద్రాజ్,రజనీకాంత్, మహేష్ ఠాకూర్,బంటారం భద్రేశ్వర్,అనిల్ బాంద్, చౌకిదర్ చందు,మంతటి రాజు,యాసర్,పరమేష్,అజయ్,పద్యాద రామకృష్ణ, అనిత, జగదీశ్వరి,వాసు,మహేష్, శేఖర్,వినోద్,రాంబ్రహం పాల్గొని పటేల్ చిత్ర పటానికి పూవులతో నివాళు అర్పించారు.

# ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి**



**కాప్రా, అక్టోబర్ 31 (జనంసాక్షి)** : కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి చేసిందని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివిస్. బోస్ అన్నారు.ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకుని ఏఐటీయూసీ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా వద్ద ఉన్న కార్మిక జెండాను ఏఐటీయూసీ సీనియర్ నేత ఎస్. శంకర్ రావు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివిస్. బోస్ మాట్లాడుతూ బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31 వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి కార్మికవర్గ హక్కుల కోసమేగాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు,పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటీయూసీ ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. భారత ప్రభుత్వం 1935 చట్టానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ 1937 ఏప్రిల్ 1 వ నిర్వహించిందని. సామ్రాజ్యవాదులు విధించిన నూతన రాజ్యాంగ చట్టానికి బదులుగా “వయోజన ఓటింగ్” హక్కుతో ఒక “రాజ్యాంగ సభ”ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసిందన్నారు. ఈ డిమాండ్ను మొదటి సారిగా లేవనెత్తిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు.ఏఐటీయూసీ స్వాతంత్ర్య పోరాటం లో కీలక భాగంగా వ్యవహరించింది. అందువల్లనే, స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తర్వాత రాజ్యాంగంలో కొన్ని కార్మిక హక్కులకు కొద్దిపాటి హామీలు కల్పించారన్నారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి మరి కొన్ని హక్కులను సాధించుకోగలిగింది. కానీ వాటి అమలులో మాత్రం ప్రభుత్వాలు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. న్యాయస్థానాలలోనూ కార్మికులకు సరైన న్యాయం దొరకటం లేదు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 ‘కార్మిక కోడ్స్’ను అమల్లోకి తీసుకు వస్తున్నారు. కార్మిక వర్గాన్ని బ్రిటీష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నారు. ఇప్పుడేమో నాలుగు కార్మిక కోడ్ల కొనసాగింపుగా “శ్రమ్ శక్తి ఎన్ఐటీఐ 2026” పేరుతో నూతన జాతీయ కార్మిక విధానాన్ని ముందుకు తీసుకొస్తున్నారని, దీనిని ఖచ్చితంగా కార్మిక లోకం వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధర్మేంద్ర, సత్య ప్రసాద్, ఏఐటీయూసీ కాప్రా మండల కార్యదర్శి మిరియాల, ఏఐటీయూసీ నేతలు నారా నర్సింహా,బాబురావు, రాఘ వేంద్ర, శ్రీనారాయణ,మోహన్,ఎల్లయ్య,,కోల దయనంద్,నర్సింహా రావు, ,స్వామి దాస్, శ్రీనివాస్, నగేష్,ఆనంద్,గిరిబాబు, శేఖర్ పాల్గొన్నారు.

# పౌష్టికహారంతో టీబి నియంత్రణ

- అదాని కంపెనీ సహకారంతో
- తాండూరులో టీబి బాధితులకు న్యూట్రీషన్ కిట్ల పంపిణీ
- డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్




**తాండూరు అక్టోబర్ 31(జనంసాక్షి):** పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా టీబీ, నియంత్రించడం సాధ్యమవుతుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్ అన్నారు. శుక్రవారం తాండూరులో అదాని కంపెనీ ఆధ్వర్యంలో టీబీ, బాధితులకు న్యూట్రీషన్ కిట్లను పంపిణీ చేశారు. డిప్యూటీ డీఎంహెచిఓ రవీందర్ యాదవ్ హాజరై బాధితులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ, బారిన పడిన బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సరైన సమయంలో వ్యాధులను గుర్తించి చికిత్సలు తీసుకుంటే నయం చేసుకోవచ్చన్నారు. అదేవి ధంగా బాధితులు పోషక విలువలు ఉన్న పౌష్ఠికాహారం తీసుకుంటే రోగనిరోధక శక్తి పెంపొందు తుందన్నారు.తద్వారా వ్యాధులను నియంత్రించడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ డా. రవీంద్ర యాదవ్, అదాని కంపెనీ హెచ్ ఓడి నాగరాజ్. మరియు సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పౌర సేవ కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలి

**– తూంకుంట మున్సిపల్ ప్రత్యేక అధికారిని సంధ్య**



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మనిషి పుట్టిన దగ్గరి నుండి కడ వరకు ఈ పౌర సేవ కేంద్రాలు ఉపయోగ పడతాయని తూంకుంట మున్సిపల్ ప్రత్యేక అధికారిని సంధ్య అన్నారు. తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి ఆధ్వర్యంలో శుక్రవారం పౌర సేవ కేంద్రాన్ని మున్సిపల్ ప్రత్యేక అధికారిని సంధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిని సంధ్య మాట్లాడుతూ.. తూంకుంట మున్సిపల్ కి సంబందించిన ప్రతి ఒక్క సేవ కు పౌర సేవ కేంద్రం ఉపయోగ పడుతుందని తెలిపారు. మనిషి పుట్టిన దగ్గరి నుండి కడ వరకు ఈ పౌర సేవ కేంద్రంను ఉపయోగించుకోవచ్చన్నారు. బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికేట్, ఇంటి పర్మిషన్, ట్యాక్స్ వంటివి పొందేందుకు పౌర సేవ కేంద్రం ఉపయోగపడు తుందని తెలిపారు. పౌరుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందే పౌర సేవ కేంద్రమన్నారు. ఈ అవకాశాన్ని మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ.. పౌర సేవా కేంద్రం (సిటిజెన్ సర్వీస్ సెంటర్) ను తూంకుంట మున్సి పల్ కార్యాలయంలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో మున్సి పల్ కార్యాలయంలో పౌర సేవ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా ప్రజలే పౌర సేవ కేంద్రంకు వచ్చి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి, మేనేజర్ శ్రావణ్ కుమార్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విధి శునకాల నుండి ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్.పట్నం మహేందర్ రెడ్డి**



**తాండూరు అక్టోబర్ 31(జనంసాక్షి):** విధి శునకాల నుండి ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్.పట్నం మహేందర్ రెడ్డి అదేశించారు.పెద్దేముల్ మండల్ కందనేల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రితం 55 వరకు గొర్రెల పిల్లలు కుక్కల దాడిలో చనిపోయిన విషయం తెలుసుకొని శుక్రవారం కందనేల్లి లోని బాధిత కుటుంబాని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్.పట్నం మహేందర్ రెడ్డి ఓదార్చారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కుర్వ పాతప్ప మల్లమ్మ ఒకే కుటుంబానికి చెందిన 55 గొర్రెపిల్లలు చనిపోవడం బాధాకరం అన్నారు.జిల్లా కలెక్టర్ కి ఫోన్లో మాట్లాడి గ్రామ పంచాయతీ సెక్రటరీకి ఫోన్ లో మాట్లాడి విధి కుక్కలకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి అండగా ఉండమని చెప్పి అలాగే అధికారులకు పెద్దేముల్ ఎమ్మార్వో కి మాట్లాడి వారికీ ప్రభుత్వంచే తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి

**సామిడి శేఖర్ రెడ్డి**



**హయత్ నగర్, అక్టోబర్ 31 (జనంసాక్షి):** ఏఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ లేబర్ అడ్డ మీద బిఓసి రాష్ట్ర సమితి సభ్యులు మందుల కృష్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి హాజరై, ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి, 4 లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని వారు అన్నారు. కనీస వేతనం రూ.26,000 నిర్ణయించి అమలు చేయాలని, అసంఘటిత కార్మికుల కు సమగ్ర సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతు, అసంఘటిత కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ, రంగ సంస్థలను పరిరక్షించాలని వారు ప్రభుత్వాలను కోరారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రజా వ్యతిరేక విధానాల ను తిప్పి కొట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ హయత్ నగర్ మండల కార్యదర్శి శేషరాజు పల్లి శ్రీదేవి, సహాయ కార్యదర్శి మర్రి శోభన్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గోల్కొండ నాగరాజు, బిఓసి రాష్ట్ర సమితి సభ్యురాలు కవిత, అంకన్న, సౌజన్య, దిలీప్, స్వరూప, కార్మికులు, పాల్గొన్నారు.

# నీలి మల్లప్పకు మెరుగైన వైద్యం అందించాలి

**బాలాజీ నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్**

**తాండూరు అక్టోబర్ 31(జనంసాక్షి):** నీలి మల్లప్పకు మెరుగైన వైద్యం అందించాలని బాలాజీ నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం సోమాజిగూడ డాక్కన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తాండూర్ బాలాజీ నర్సింగ్ హెూమ్ పిఆర్.ఓ నీలి గుండప్ప తండ్రి నీలి మల్లప్పని బాలాజీ నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. నీలిమల్లప్ప త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు.



# దుద్యాల నూతన ఇంచార్జ్ ఎంపీడీవోగా జైపాల్ రెడ్డి బాధ్యతలు

- **గతంలో పనిచేసిన ఇన్చార్జ్ ఎంపీడీవో మహేష్ కుమార్ డిఆర్డిఏకు బదిలీ**



**బొంరాస్ పేట/దుద్యాల,అక్టోబర్ 31 (జనంసాక్షి):** దుద్యాల మండల ఇన్చార్జి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న మహేష్ కుమార్ డిఆర్డిఏ కార్యాల యానికి బదిలీపై వెళ్ళాడు.శుక్రవారం నూతన ఇన్చార్జి ఎంపీడీవోగా కొడం గల్ మండల ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న జైపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరిం చారు.ఈ సందర్భంగా కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది నూతన ఇన్చార్జి ఎంపీడీవో,బదిలీపై వెళ్తున్న ఇన్చార్జి ఎంపీడీ వోను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారా యణ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం



**నిజాంపేట్ అక్టోబర్ 31 (జనంసాక్షి):** ఎంతోమది అమరవీరుల త్యాగాల వల్ల కార్మికుల చట్టాలు, హక్కులు సాధించబడి వాటి ఫలాలు నేడు కార్మికులకు ఎంతో మేలు చేస్తున్నాయని కార్మికుల రాజ్యం ఎర్ర జెండా తోనే సాధ్యమని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ వార్డు కార్యక్రమం వద్ద అలాగే నిజాంపేట్ డంపింగ్ యార్డ్ దగ్గర ఆశి. యాదయ్య ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. . అనంతరం వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఏర్పడి 106వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నామని. కేంద్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మిక చట్టాల తో సహా రైతు చట్టాలు మార్చిందని. ఇటీవల మోడీ తన ప్రియమైన స్నేహితులకు ఆధాని కి ఎల్ఐసీ నుండి కోట్ల రూపాయలు పెట్టుబడులు చేసినట్లు ఆరోపణలు వెళ్ళు విరిస్తున్నాయని, . కనుక మన కార్మిక రాజ్యం సాధించాలనంటే కేవలం మన ఎర్ర జెండా ఏఐటీయూసీ తోనే సాధ్యం. కనుక కార్మిక రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యమ్మ, నర్సమ్మ, పొన్నికంటి దస్తగిరి, మోహన్ రెడ్డి, పరమేష్ గౌడ్, తిమన్న, సాయి, కృష్ణ, రామకృష్ణ రెడ్డి, పాల్గొన్నారు.

# దేశ సమైక్యత కోసం ఉక్కు సంకల్పంతో ముందుకు సాగిన మహానేత సర్దార్ వల్లభాయ్ పటేల్

### మాదాపూర్ డిసిపి



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (జనంసాక్షి) :** దేశ సమగ్రత, సార్వభౌమత్వం, సమైక్యత కోసం ఉక్కు సంకల్పంతో ముందుకు సాగి భారత ఉక్కు మనిషిగా చరిత్రలో స్థిరంగా నిలిచిపోయిన మహెూన్నత నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని మాదాపూర్ డిసిపి రితిరాజ్ పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహించే జాతీయ సమైక్యత దినోత్సవం లో భాగంగా మాదాపూర్ పరిధి టీ-హబ్ గేటు వద్ద స్వచ్ఛంద ఔత్సాహికులతో కలిసి సైబరాబాద్ పోలీసుల సౌజన్యంతో శుక్రవారం 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాదాపూర్ డిసిపి రితిరాజ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కు పోలీస్ అధికారులతో కలిసి ఆమె ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ వారి పరిపాలనలో యావత్ భారతదేశం చిన్న చిన్న సామంత రాజ్యాలుగా ఏర్పడి అస్తవ్యస్తమైన పరిపాలన విధానం కొనసాగుతున్న తరుణంలో స్వాతంత్ర్యానంతరం భారతదేశానికి భద్రతతో కూడిన సమగ్రమైన పరిపాలనను అందించే బాధ్యతను భుజాన వేసుకొని కేంద్ర ప్రభుత్వంలో హెూం మంత్రిగా కొనసాగుతున్న తరుణంలో అనేక చిన్న చిన్న రాష్ట్రాలను ఒకటిగా చేసి సమగ్ర సమైక్య భారతావని నిర్మాణానికి ఎనలేని కృషి సలిపిన మహెూన్నత వ్యక్తి వల్లభాయ్ పటేల్ అని ఆమె అభివర్ణించారు. మాదాపూర్ జోన్ పోలీస్ అధికారుల అసమాన కార్యతక్షతకు నిదర్శనంగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం అందుకొని మరింత సమర్ధతతో పనిచేయటానికి ముందుకు సాగుతున్నామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధి ప్రజలు, యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను, ఆకాంక్షలను పునరుద్ధరించేలా జాతీయ సమైక్యత విషయంలో ముందుకు సాగాలని డిసిపి పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు, ఆశయాలు అనన్య సామాన్యమని భారతదేశ చరిత్రలో అవి ఎప్పటికీ చెరిగిపోని చరిత్ర పుటలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ జోన్ అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి, మియాపూర్ ఏసిపి సిహెచ్.వై. శ్రీనివాస్ కుమార్, మాదాపూర్ జోన్ ఎస్సీ ఎస్సీ సీఈవో నవీన్ ఖాన్, ప్రాజెక్టు మేనేజర్ భానుమూర్తి, ఎస్సీ ఎస్సీ సంస్థ సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

- జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మోర నర్సింహ్మారెడ్డి రన్ ఫర్ యూనిటీకి తరలివెళ్లిన మండల నాయకులు



**మొయినాబాద్ అక్టోబర్ 31 (జనంసాక్షి):** దేశ ఐక్యతకు, సమగ్రతకు, ప్రతిజ్ఞ చేసిన జాతీయ నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని రంగారెడ్డి జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మోర నర్సింహ్మారెడ్డి అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకోని నగరంలో ఎల్బీ స్టేడియం నుంచి అసెంబ్లీ వరకు రన్ ఫర్ యూనిటి శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధిలోని బీజేపీ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా చందానగర్ గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మండల నాయకులతో కలిసి రన్ ఫర్ యూనిటీలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర భారత తొలి హెూమంత్రి వల్లభాయ్ పటేల్ అని అన్నారు. దేశాన్ని ఒక భిన్నంగా తీర్చిదిద్దిన నిర్మాణ శిల్పి అని అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు చందానగర్ శ్రీనివాస్ గౌడ్, కనకమామిడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు జితేందర్ జన్మదినం



**రాజేంద్రనగర్,అక్టోబర్ 31 (జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు జితేందర్ జన్మదినం సందర్భంగా ఆయన మిత్ర బృందం ఘనంగా నిర్వహించింది. మిత్రబృందం తరపున జితేందర్ గారికి జన్మది న శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రజా సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, పురుషోత్తం, మల్లేష్, రాజ్ కుమార్, షేక్ హాజీ, తాజుద్దీన్, మహేశ్ రెడ్డి, వంశీ, జితేందర్ రావు, శ్రీనివాస్, సంతోష్, జయప్రకాశ్, శ్రీరామ్ రెడ్డి పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మోమిన్ పేట్ యువనాయకులు



**వికారాబాద్ 31, (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన మోమిన్ పేట్ మండల యువ నాయకులు, మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు, తెలంగాణ రాష్ట్రం మరియు హైదరాబాద్ బాగుండాలి అంటే కెసిఆర్ నాయకత్వంలోనే సాధ్యమని, కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ సార్ కు కానుకగా ఇచ్చి రాబోయే రోజుల్లో అధికారం రావడానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తొలి మెట్టు కావాలన్నారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల ప్రెసిడెంట్ మహబూబ్ అలీ, బిఆర్ఎస్వి వికారాబాద్ జిల్లా నాయకులు జుబేర్, యువ నాయకులు దబ్బని సందీప్, మాణిక్యం, ఇంతియాజ్, సరఫరాజ్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

### చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం

**చేవెళ్ల, అక్టోబర్ 31 (జనంసాక్షి):** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ ఐక్యతకు కృషి చేసిన ధీశాలి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఆయన జయంతి అక్టోబరు 31వ తేదీన జాతీయ ఐక్యత దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీకాంత్ , వైభవరెడ్డి, ఆంజనేయులు గౌడ్, వెంకట రెడ్డి, అత్తిలి మధుసూదన్ రెడ్డి, చీర శ్రీనివాస్ యాదవ్, పేదోళ్ల కృష్ణ, పిసరి శ్రీకాంత్, పాల్గుట్ట బాలయ్య, ఆలూరు కృష్ణ, మల్గారి మధుకర్ రెడ్డి, అల్లాడ అభిషేక్ రెడ్డి, పాగా వెంకటేష్, చాకలి శ్రీనివాస్, జై సింహ రెడ్డి, పురషోతం రెడ్డి, పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు అక్టోబర్ 31(జనంసాక్షి):** నూతన వధూవరులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్ ఆశీర్వదించారు. శుక్రవారం హైదరాబాద్ ఆరంఘర్ మెట్రో కన్వెన్షన్ హాల్లో యాలాల్ మండల్ సంగెంకుర్దు గ్రామం మాజీ సర్పంచ్ హనుమంతు ముదిరాజ్ కుమారుడు నవీన్ కుమార్ ముదిరాజ్ వర్ష ల వివాహ మహెూత్సవ కార్యక్రమంలో తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డితో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



**మొయినాబాద్ అక్టోబర్ 31 (జనంసాక్షి):** ఇంట్లో ఎవరూ లేని సమ యంలో తన కూతురిని విడిచి వెళ్లిన తల్లి ఇంటికి తిరిగి రాని ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన కన్నగళ్ళ కలమ్మ ఫిర్యాదురాలు.. తన మరదలు కనిపించడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదురాలు తమ్ముడి భార్య అయిన కన్నగళ్ళ శ్రీలత భర్త ప్రవీణ్ కుమార్ వయస్సు (30) వృత్తి హౌస్ కీపింగ్, సోమవారం రాత్రి 9గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో తన కూతురు రిషికను వదిలి వెళ్ళిపోయిందని ఫిర్యాదురాలు తెలిపారు. గతంలో కూడా శ్రీలత ఇంటి నుండి వెళ్లిపోయి కొన్ని రోజుల తర్వాత ఇంటికి తిరిగి వచ్చిందని ఫిర్యాదురాలు పోలీసులకు ఫిర్యాదురాలు తెలిపారు. శ్రీలత కోసం చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం ఫిర్యాదురాలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గతంలో కూడా తన మరదలు ఇంటి నుంచి వెళ్లి కొన్ని రోజుల తిరిగి వచ్చిందని ఫిర్యాదురాలు పోలీసులకు తెలిపారు. తన మరదలు ఇంటి నుంచి వెళ్ళినప్పుడు ఎరుపు రంగు చీర, బ్లౌజ్ ధరించి ఉందని ఆమె ఎత్తు సుమారు 5అడుగులు ఉంటుందని పోలీసులకు తెలిపారు. పై వివరాల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

# అభివృద్ధి పనులను తనిఖీ చేసిన మండల అభివృద్ధి అధికారి

**మోమిన్ పేట అక్టోబర్ 21 ( జనం సాక్షి) :**
మోమిన్ పేట్ మండలంలో ప్రజాసేవా పునాదులను బలపరిచే దిశగా అడుగులు వేస్తున్న యంగ్, ఎనర్జటిక్ మండల అభివృద్ధి అధికారి సృజన సాహిత్య .బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి తనిఖీ పర్యటనను శుక్రవారం కేసారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేసారం గ్రామపంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, నర్సరీ అభివృద్ధి పనులు వంటి అంశాలను విస్తృతంగా తనిఖీ చేశారు. సాధారణంగా అధికారులు పర్యటనలు సర్వసాధారణం అయినా, సృజన సాహిత్య తనిఖీ ప్రత్యేకత ఏమిటంటే ప్రతి అంశాన్ని లోతుగా అధ్యయనం చేసి, చిన్నచిన్న సమస్యలనైనా గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కార మార్గాలను సూచించడం ద్వారా ఆమె ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు. తనిఖీ సందర్భంగా సృజన సాహిత్య అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారు "ప్రతి ప్రభుత్వ పథకం ప్రజల ముంగిటకు చేరేలా కృషి చేయాలి. పారదర్శకత, సేవా ధోరణి



మన పాలన యొక్క పునాది కావాలి" అని పేర్కొన్నారు.
గ్రామ ప్రజలు మాట్లాడుతూ, మొదటి పర్యటనలోనే ఇంత శ్రద్ధ, ఇంత క్రమశిక్షణతో తనిఖీ చేయడం నిజంగా అభినందనీయమైందని, "మా మండలానికి ఇలాంటి చురుకైన అధికారి రావడం అదృష్టం" అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ విధంగా తన పాలన ప్రారంభం నుంచే క్రమశిక్షణ, పారదర్శకత, ప్రజాసేవ అనే మూడు మూల సూత్రాలతో ముందుకు సాగుతున్న సృజన సాహిత్య , మోమిన్ పేట్ మండలంలో అభివృద్ధి కొత్త దశకు నాంది పలికినట్లు భావిస్తున్నారు. ప్రజల హృదయాల్లో నిలిచే అధికారిసృజన సాహిత్య ప్రజల కోసం, పారదర్శక పాలన కోసం తీసుకున్న ఈ అడుగులు అభినందనీయం. అని గ్రామప్రజలు అన్నారు

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు




**హయత్ నగర్, అక్టోబర్ 31 (జనం సాక్షి)**
సర్దార్ వల్లభయ్ పటేల్ 15వ జన్మదిన సందర్భంగా హయత్ నగర్ ఎస్ హెచ్ ఓ నాగరాజు గౌడ్ ఆధ్వర్యం లో రాష్ట్ర ఏక్తా దివాస్ ను ఎమ్మార్వో ఆఫీస్ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనస్థలిపురం ఏసిపి కాశి రెడ్డి హాజరైనారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నుండి రాఘవేంద్ర హోటల్ వరకు అక్కడి నుండి పుల్లారెడ్డి స్వీట్ హౌస్ అక్కడి నుండి పోలీస్ స్టేషన్ వరకు జాతీయ జెండాలను పట్టుకొని రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాశిరెడ్డి మాట్లాడుతూ భారతదేశం లోని రాష్ట్రాలను ఏకతాటిపై తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి పటేల్ అని వారు అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు సుధాకర్ రెడ్డి ని వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, హయత్ నగర్ నగరవాసులు, యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## నవీన ఆదర్శ హైస్కూల్‌లో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు

కొడంగల్, అక్టోబర్ 31 (జనం సాక్షి) కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష,ఉపాధ్యాయ బృందం. కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నరేష్ రాజ్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# గబ్బిలాలపేటలో ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ పేదల కలల సాధానికి నాంది

**జవహర్ నగర్, అక్టోబర్ 31 (జనంసాక్షి):**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గబ్బిలాలపేట 18వ డివిజన్‌లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. పేద, నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కల నెరవేర్చే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణం ప్రారంభమైంది. ప్రతి గృహానికి రూ. 5 లక్షల నిధులు కేటాయించగా, ప్రభుత్వం వివిధ దశలలో ఆ నిధులను లబ్ధిదారులకు అందజేయనుంది. ఈ సందర్భంగా స్థానికులు తమ సొంతింటి కల నిజమవుతుందన్న ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం చేపట్టిన ఈ పథకం పట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గబ్బిలాలపేట నివాసి కొన్నె పద్మ శ్రీనివాస్ అనే లబ్ధిదారిణి కుటుంబానికి ఇల్లు మంజూరవ్వడంతో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ పాశం శ్రీహరి, వార్డు అధికారులు నాగమణి, సృజన, మమత, మాజీ మేయర్ శాంతి, కోటేష్ గౌడ్, కల్లపెల్లి సదానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ వేణు, అంజయ్య, బస్తి వ్యవస్థాపకులు తురుగొండ రామన్న, కరాటే రాజు, మేడ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

**అల్వాల్, అక్టోబర్ 31 (జనంసాక్షి):** మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా అల్వాల్‌లో ఘన నివాళులు అర్పించారు. ఓల్డ్ అల్వాల్ చౌరస్తాలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశ



అభివృద్ధికి ఇందిరా గాంధీ చేసిన కృషిని గుర్తుచేశారు. మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు. ఏబ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్‌రెడ్డి, బొబ్బిలి సురేందర్‌రెడ్డి, సి.ఎల్.యాదగిరి, సూర్యకిరణ్, రాజసింహారెడ్డి, శ్రీనివాసు గౌడ్, ఉదయ్, సాయిరాం గౌడ్, దేవేందర్, వెంకటేష్ గౌడ్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**తలకొండపల్లి అక్టోబర్ 31(జనంసాక్షి):** నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామానికి చెందిన మిన్నాల మాధవి శ్రీనుకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన రూ,50 వేల చెక్కును శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిరాలికి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారు మెరుగైన వైద్యం కొరకు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెక్కరి రఘుపతి రెడ్డి,మిన్నాల వెంకటయ్య, కదరి రామ్ లక్ష్మణ్, మిన్నాల రాములు, మిన్నల యాదయ్య,మిన్నాల మహేష్,నూనె రవి,నూనె గణేష్ పాల్గొన్నారు.





# యధవులు సంతృప్తి సేవకులు

**మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి**

**దోమ అక్టోబర్ 31 జనం సాక్షి :** యాదవులు కర్శకులు వారు పాడి పంటల ఉత్పత్తికి సంతృప్తి సేవకులు అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం దోమ మండల కేంద్రంలో జరిగిన" సదర్ ఉత్సవ " కార్యక్రమం లో పాల్గొని ప్రశాంగించారు. ఈ సందర్బంగా నా సర్పంచ్ పదవి కాలం లోనే దోమలో సదర్ ఉత్సవాలు ప్రారంభం కావడానికి యాదవులకు సహకారం చేశామని గుర్తు చేసారు. ఈ సందర్బంగాఎస్ ఐ వసంత్ జాదవ్,మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ రాంచంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,మాజీ డైరెక్టర్ యాదయ్య గౌడ్, డైరెక్టర్ వెంకటయ్య, యాదవ సంగం నేతలు రమేష్, పెంటయ్య,మల్లేశం,యాదయ్య, కాషాయ్య,యాదవ కుల సంగం నాయకులు అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దున్న పోతుల విన్యాసం ఆకట్టుకుంది.

# ఘనంగా డాక్టర్ ఉప్పల అఖిల్ జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి అక్టోబర్ 31(జనంసాక్షి):** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తనయుడు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఉప్పల అఖిల్ జన్మదిన వేడుకలు తలకొండపల్లి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, బారాస యువ నాయకులు కోర్ర కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అఖిల్ జన్మదినం పురస్కరించుకొని బస్టాండ్ వద్ద నాయకుల సమక్షంలో పూలమాల శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును కట్ చేయించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉప్పల అఖిల్ మాట్లాడుతూ..నన్ను ఇంతలా అభిమానించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నా తండ్రిగారి బాటలో నడుస్తూ,వారి ఆశయ సాధనలో భాగమై పేద ప్రజలకు నా వంతుగా సేవలను అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్,పోతుగంటి మల్లేష్, శ్రీశైలంయాదవ్, రవి, ఇమ్రాన్, నరసింహా, దశరథం, ఈశ్వర్, వెంకటేష్, వాసు, జంగయ్య, వెంకటేష్, వినోద్, నవీన్ ఉన్నారు.

# రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మహమ్మద్ అజరుద్దీన్‌కి ప్రత్యేక శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్**



**తాండూరు అక్టోబర్ 31(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మహమ్మద్ అజరుద్దీన్ కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన మహమ్మద్ అజరుద్దీన్‌కి తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీవిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఉన్నారు.